# సింగిల్ పేజీ కథలు

## మారిన విలువలు

ఉదయం ఆరుగంటల సమయం. శే య్యగారు వరండాలో పేపరు చదువుతూ కూర్చున్నారు. పూజగదిలో ఆయన సతీమణి తులసమ్మ దేవుణ్ణి మేల్ లుపుతూ 'కౌసల్యా సుప్రజా రామా' అంటూ సుప్రభ ం చెబుతూంది. ఇక వంటింట్లో కొత్తకోడలు పల్లవి కా డికాక్షన్ వేస్తూంది అతి శ్రద్ధగా. మంచి రుచికరమైన కా చెయ్యాలని, అత్తవారింట్లో అందరి మెప్పు పొందాలని మె ఆశపడ్తూంది. పల్లవి శేషయ్యగారి ఆఖరి కోడలు. శే య్యగారికి ముగ్గురు కొడుకులు. పెద్దకొడుకులిద్దరూ అమెరికాలో వున్నారు ఉద్యోగరీత్యా. మూడవవాడు కమల ర్. అతను హైదరాబాద్‌లో విప్రో కంపెనీలో ఇంజినీరుగా నిచేస్తున్నాడు. కమలాకర్‌కి ఈమధ్యనే పెళ్లయింద పల్లవితో. శేషయ్య దంపతులిద్దరూ చిన్నకొడుకు గ్గరే వుంటున్నారు.

ఇంతలో హాల్లో ఫోను రింగయింది. పల్ల గబగబా వచ్చి ఫోనెత్తి "హలో..పల్లవి స్పీకింగ్" అం .

"హలో..నేనమ్మా నరసింహాన్ని. మా అన్నయ్యను పిలువమ్మా" అవతలి వైపునుండి కాస్త దర్పంగా వినవచ్చాయి మాటలు. పల్లవి వ సను చివుక్కనిపించింది. తమ ఇంటి కోడలు కదా! సం బాగున్నావా అని కూడా అడగకుండా, తనేమీ ళ్లకు సంబంధం లేనట్టు, డైరెక్ట్‌గా తమ అన్నం య్యను పిలువమంటూ ఆర్డరు వేస్తున్నట్టుగా మాట్ డం ఏమీ నచ్చలేదు సున్నిత మనస్కురాలైన వికి. అయినా పొలైట్‌గా "చిన మావయ్యగారూ బాగున్నారా? మావయ్యగారు వరండాలో వున్నారు. ఫోను ఇస్తాను. లైనులో వుండండి" అంటూ గబగ కార్డ్‌లెస్ ఫోను తీసుకుని వరండాలోకి వెళ్లి మావ గారికి చ్చింది "చినమావయ్యగారి ఫోను" అంటూ. ఫోనం దుకొని "హలో" అన్నారు శేషయ్యగారు ఫోను చేసింది ఏ తమ్ముడో అర్థంగాక. ఆయనకు మ గ్గురు తమ్ముళ్లు. నరసింహం ఆఖరువాడు. విజయ డలో వుంటున్నాడు.

"నేనన్నయ్యా నరసింహాన్ని. మా విష్ణు ఊర్లోనే పని చేస్తున్నాడు కదా! వాడు అక్కడే వాళ్ల ఆఫీసు ద్గరే సికింద్రాబాద్‌లో ఇల్లు కొన్నాడట. వచ్చే ఆదివారం గృహప్రవేశం. మేము ఈరోజే బయలుదేరి వస్తున్నాం అ డికి. రెండురోజుల్లో మీ ఇంటికి కూడా వచ్చి, ఆహ్వాన త్రిక ఇస్తాము. తప్పక రావాలి సుమీ మీరంతా", అన్నాడ ఎంతో ఆప్యాయంగా.

"నీవు ఫోనులో పిలిస్తే చాలదా? ముంద ప్రయాణ బడలిక. అందులోనూ సికింద్రాబాద్ నుండి మే ుండే సంతోష్ నగర్ చాలాదూరం. మళ్లీ ఇంతదూరం మ తీసుకుని ఇంటికి వచ్చి పిలవాలా? పరాయివాళ్ల కాదుకదా!?" అన్నారు శేషయ్యగారు తమ్ముని ఆప్యాయతకు తబ్బిబ్బవుతూ. "మా ఇంట్లో కూడా కొన్ని రోజులుండాలిరా నీవు, మరదలు తప్పకుండా" అన్నారు శేషయ్యగారు.

"ఉంటా మరి. ఊరొచ్చినపుడు కలుద్దాం" అంటూ ఫోను పెట్టేశాడు నరసింహం.

"చూశావామ్మా పల్లవీ! మా తమ్ముని అభిమానం. మా తమ్ముళ్ల తరహాయే వేరు. బంధుప్రీతి జాస్తి. పెట్టిపోతలా ఘనంగానే వుంటాయి. వాళ్ల ఊరెళితే ఎంత ఆప్యాయతనుకున్నావు?! రకరకాల పిండివంటలతో మంచి భోజనం పెడ్తారు. వారం రోజులైనా వుండకుండా వెళ్లనీయరనుకో. మనం కూడా మంచి గిఫ్ట్ ఇవ్వాలి సుమా గృహప్రవేశానికి. వాళ్లను కొన్నిరోజులైనా మనింట్లో వుండమని



అడగాలి" అన్నారు సంతోషంగా పల్లవితో ఫోను ఆమెచేతికిస్తూ.

నిజమే కాబోలు అనుకుంటూ పల్లవి కాఫీ అందించింది మామగారికి. ఆమె పెళ్లి అయి మూడునెలలే కావస్తూంది. కాబట్టి అత్తగారింటి వైపు బంధువులను గురించి అంతగా తెలియదామెకు.

నాలుగు రోజులు గడిచాయి.

ఆరోజు ఉదయం...

నరసింహం, ఆయన భార్య శ్రీలక్ష్మి వచ్చారు శేషయ్యగారింటికి. వరండాలో చేతికర్ర సాయంతో చిన్నగా పచార్లు చేస్తున్నారు శేషయ్యగారు.

తమ్ముణ్ణి, మరదలిని చూసి చాటంతయిందాయన మొహం.

"రారా నరసింహం, రామ్మా శ్రీలక్ష్మీ. రండి రండి" అంటూ సంబరంగా హాల్లోకి పిలుచుకొని వచ్చి సోఫాలు చూపించారు. కూర్చున్నారంతా.

"పల్లవీ పల్లవీ. ఎవరొచ్చారో చూడమ్మా" అన్నారాయన హడావిడి పడ్తూ.

"నీకు గుర్తుండే వుంటుంది మా తమ్ముడు నరసింహం. మా మరదలు శ్రీలక్ష్మి. గృహప్రవేశానికి పిలవడానికి వచ్చారమ్మా" ఆయన కంఠంలో తన బంధువులకు తనంటే ఎంత గౌరవమో చెప్పాలనే తాపత్రయం, తన తమ్ముళ్లకు పెద్దవాడైన తనంటే ఎంత ఆపేక్షో చెప్పాలనే తాపత్రయం గమనించింది తెలివైన పల్లవి.

"కాఫీ తెస్తాను అందరికి" అంటూ వంటింట్లోకి వెళ్లింది.

ఇంతలో పూజాకార్యక్రమం పూర్తిచేసిన తులసమ్మగారు మెల్లగా కుంటుకుంటూ హాల్లోకి వచ్చి అతిథులను పలకరించి శేషయ్యగారి ప్రక్కన సోఫాలో కూర్చున్నారు. ఆమెకు మోకాళ్లనొప్పి చాలా తీవ్రంగా వుంది.

అందరికీ కమ్మటి కాఫీలందించి, భర్త కమలాకర్‌ను లేపుదామని బెడ్‌రూంలోకెళ్లింది పల్లవి.

ఇక హాల్లో...

"అన్నయ్యా! ఎల్లుండే గృహప్రవేశం. తెల్లవారుజామున నాలుగు గంటలకే ముహూర్తం. కాబట్టి రేపు సాయంత్రమే మీరంతా రావాలి" అంటూ ఆహ్వాన పత్రిక అందించాడు నరసింహం వాళ్లిద్దరి ఆరోగ్య పరిస్థితిని చూసి కాస్త సందేహిస్తూనే.

"చాలా సంతోషమయ్యా నరసింహం. మీ అన్నయ్యకు, నాకు రావాలనే వుంది. కానీ నాకు ఈ కాళ్లతోనే సమస్య. అడుగుతీసి అడుగు వెయ్యడం గగనమనుకో" అంది తులసమ్మ, ఏదైనా కారు లాంటిది ఏర్పాటు చెయ్యకపోతాడా అనే ఆశ. తను పెద్ద వదిన కదా అనే ధీమా ఆమె మనసులో.

"నిజమేరా సింహం. మేమిద్దరం బాగా పెద్దవాళ్లమైపోయాము. నేనూ సిటీబస్సుల్లో ప్రయాణం చేయలేను. ఒకేచోటు చాలాసేపు కూర్చోలేను. ఏమిటో పెద్దవాళ్లం- చాదస్తం- అన్ని ఫంక్షన్స్‌లో పాల్గోవాలనే ఆశ!" నాన్చుతూ అంటున్నారు శేషయ్యగారు.

'మీ దంపతులిద్దరూ అందరిలో పెద్దవారు. మీరు రాకుంటే ఎట్లా? మీకన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం' అని తమ్ముడు అంటాడనుకున్నారు.

కానీ అంతలో చటుక్కున శ్రీలక్ష్మి లేచి తులసమ్మగారికి బొట్టుపెట్టి, దంపతులిద్దరి చేతుల్లోకి అక్షింతలు ఇచ్చింది. "మీరు పెద్దవారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదు. మీ ఆశీర్వచనాలుంటే చాలు మాకు" అంది గడుసుగా.

తను ఎలా చెప్పాలా అనుకుంటున్న మాట, తన భార్య ఎంత లౌక్యంగా చెప్పింది?! అని ఆశ్చర్యపోతూ, సంతోషంగా గభాలున లేచి శ్రీలక్ష్మితోపాటు తనూ అన్నా వదినల కాళ్లకు దండం పెట్టాడు.

అనుకోని ఈ సంఘటనకు శేషయ్య దంపతులిద్దరూ అవాక్కై, అంతలోనే తేరుకొని 'సకలాభీష్ట సిద్ధిరస్తు' అని దీవించారు. ఇంతలో కమలాకర్ బ్రష్ చేసుకొని హాల్లోకి వచ్చి, అతిథులను పలకరించాడు. "తప్పక రావాలి సుమా. నీవు,

పల్లవి రేపు ఉదయమే వచ్చేయండి'' అం ూ కమలాకర్‌తో మాట్లాడుతున్నాడు నరసింహం.

నరసింహం దంపతులు బయలుదే ముందు చాలా పొడిపొడిగా మాట్లాడారు శేషయ్య దం తులు. గృహప్ర వేశం తరువాత తమ ఇంటికి రమ్మని కానీ కొద్దిరోజులుండ మని కానీ అనలేదు.

మరోరోజు ఉదయం పదకొండు గం లకు శేషయ్యగా రింట్లో...

అప్పుడే భోజనం ముగించి కూర ్నారు శేషయ్య దంపతుల తను కూడా భోజనం ముగించి హాల్లోకి వచ్చింది పల్లవి.

"మా యగారూ! ఈరోజు మీ అబ్బాయి ఆఫీసు నుండి త్వ గా వస్తారట. చిన్న మావయ్యగారి కొడుకు గృహప్రవేశానికి ెళ్లాలి కదా! గిఫ్ట్ ఏం కొందాం? నేను షాపింగ్ చేసుకొని ్తాను'' అంది పల్లవి డబ్బు పర్సులో పెట్టుకుంటూ- ామగారు గిఫ్ట్ భారీగా వుండాలంటారేమో అనుకుంటూ.

"అ ఏం ఇస్తాములేమ్మా. ఏదైనా ఒక యాభై రూపాయల్లో కొను చాలు'' అన్నారు తులసమ్మగారు అసహనంగా.

"వాళ్లకది చాలులేమ్మా'' అన్నారు శేషయ్యగారు వ్యంగ్యంగా.

జరిగిందేమీ తెలియని పల్లవి ఈ మారిన విలువలకు ఆశ్చర్యపోయింది.

**-బాణగిరి వసుంధర**

(హైదరాబాద్)

# కాలం తెచ్చిన ార్పు

పరంధామయ్యగారి ఏకైక క మార్తె సునీత. కొడుకు సునీల్. ఒక్కతే కూతురు. ఆస్ి ాస్తులకు కొదవ లేకపోవటంతో ఎంతో గారాబంగా పెం ంది. ఆ ఇంట్లో చిన్నప్పటినుంచి సునీత మాటకు తిరు ులేదు. పరంధామయ్యగారి భార్య సత్యవతమ్మ 'ఆడ ల్లని అదుపాజ్ఞలలో పెంచాలి. మీరు మరీ చనువిచ్చి ాన్ని చెడగొడుతున్నారన్నా' పరంధామయ్య ారు విన్పించుకునేవారు కాదు. మాటక ంతే అనేది కాని సత్యవతమ్మ కూడా కూ ర్ని మురిపెంగానే పెంచింది. సునీత అన్న ునీ లేకి కూడా చెల్లెలంటే ప్రాణం.

పరంధామయ్యగారి బంధువర్గ లో, పరిచయస్తులలో సునీతను మించిన ంద గత్తె లేకపోవటంతో ఆమెను ప్రత్యే ంగా చూసేవాళ్లు. ఈ బంగారు బొమ్మ కోస ఏ రాజకుమారుడు వస్తాడో అనేవాళ్లు.

సునీత తన పిన్ని కూతురు పెళ్లికి హైద రాబాద్ వెళ్లింది. పెళ్లిలో తెల్లగా, స ్పగా వుండే సునీత గంధం రంగు పట్టు లో వయసు తెచ్చిన ఆకర్షణతో 'మెరి ిపో యింది.

సునీతకు ఆమె పిన్ని కొడుకు మో న్‌ని తన ఫ్రెండ్‌గా పరిచయం చేశాడు. మె హన్ సునీత అందానికి ఆకర్షితుడైనాడు. సలే అందగత్తెయిన సునీత పెళ్లిపందిట్లో లా కీగా తిరుగుతూ మెరుపులా అతని ళ్లకు కనిపించింది.

మోహన్ ఒక కాలేజీలో లెక్చరర్‌గ పనిచేస్తున్నాడు. పెద్ద కట్నంతో చాలా సంబంధాలు ్తున్నాయి. గవర్నమెంటు ఉద్యోగం. ఆస్తి, అందం వున్న మోహన్ చుట్టూ అమ్మాయిలు తిరుగుతున్నారు. కాని తను పెళ్లంటూ చేసుకుంటే సునీతనే చేసుకోవాలను న్నాడు. సునీత సంగతి తన తల్లిదండ్రులకు చెప్పాడ వాళ్లు మధ్యవర్తి ద్వారా పరంధామయ్యగారికి కబురు శారు. విషయం విన్న సునీత మోహన్‌ని చేసుకోవట ికి ఇష్టపడలేదు. ఆమె తన అందానికి, ఆస్తికి మో ాన్ తగినవాడు కాదంది. ఎప్పటిలానే తండ్రి ఆమె మాటకు ఎదురు చెప్పలేదు.

డిగ్రీ అయ్యాక సునీత ఎమ్.ఏ. చేరింది. తండ్రి తెచ్చిన ంబంధాలు, తన అందాన్ని మెచ్చి వచ్చిన సంబంధా ు ఏమీ ఆమెకు ఆనలేదు. సునీతకు పాతికేళ్లు దా ాయి. సునీత పెళ్లి చెయ్యలేకపోతున్నానన్న దిగులుతో పరంధామయ్యగారు కాలం చేశారు.

సునీ ్ సునీతకు పెళ్లి చెయ్యాలని శతవిధాల ప్రయత్న చేసి ఆమెను ఒప్పించలేక విసిగిపోయాడు. చాలాకాల వరకు చెల్లి పెళ్లయ్యాక తన పెళ్లి చేసుకోవాలని వేచి ూశాడు. కాని అతనికి నచ్చిన అమ్మాయి తారసపడటం ో చెల్లెలి పెళ్లి కాకుండానే తన పెళ్లి చేసుకున్నాడు. నె మ్మదిగా అతను సునీతను గురించి పట్టించుకోవటం మ ానేశాడు.



ఇప్ప ికీ సునీత తనకు తగిన వరుడ్ని ఎన్నుకోలేకపోయింది. ప్రతి సంబంధానికి ఏదో ఒక వంక పెట్టేది. తన కోసం ఆ ాశం నుంచి రాజకుమారుడు దిగివస్తాడనుకునేది. తల్లి సరస్వతమ్మ చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. సునీత తోటివాళ్లందరికి పెళ్లిళ్లు అయిపోయాయి. సునీత ాత్రం ఇంకా కన్యగానే మిగిలిపోయింది. టైంపాస్ కో ం ఒక కాన్వెంట్‌లో టీచరుగా చేరింది. అక్కడ తన స్నే ాతుల పిల్లలకు పాఠాలు చెప్పవలసి వచ్చింది.

చూ స్తుండగానే సునీతకు ముప్పయ్యేళ్లు దాటాయి. ఆమెలో అందం, వయసుతో వచ్చిన ఆకర్షణ తగ్గాయి. మనిషి ావయింది. అక్కడక్కడ తెల్లజుట్టు రావటం మొదల ుంది. పెళ్లి సంబంధాలు కూడా ఇదివరకటిలా రావటం లేదు. ఒకటి అరా వచ్చినా అవి ఏమాత్రం తలా తోకా లేనివి.

తన తోటివాళ్లందరూ పెళ్లిళ్లు చేసుకుని పిల్లాపాపలతో సుఖంగా వుంటుంటే తానేం కోల్పోయిందో సునీతకు అర్థమవసాగింది.

కానీ విచిత్రంగా ఒకప్పుడు సునీత అందాన్ని పొగిడినవాళ్లు ఇప్పుడు సునీతను చూసి జాలిపడుతున్నారు. ఒకసారి సునీత వాళ్ల వదిన తన చెల్లెలుతో "వచ్చిన సంబంధాలన్నింటికి వంకలు పెడుతున్నావు. నువ్వా సునీతలా ఎప్పటికీ పెళ్లి కాకుండా వుండిపోతావు. నీ యవ్వనమంతా అడవికాచిన వెన్నెల చేసుకోకు'' అని హెచ్చరిస్తుండటం అనుకోకుండా ఆమె చెవిన పడ్డాయి. ఆరోజు సునీత జీవితంలో అప్పటివరకూ ఎప్పుడూ పడని బాధపడింది.

పెళ్లికి తన ఆమోదం తెలపాలని నిశ్చయించుకుంది. కాని మగ పెళ్లివాళ్లకు ఈసారి సునీత నచ్చటం లేదు. పెళ్లి కూతురు లావుగా వుందని, మరీ ముదురుగా కన్పిస్తుందని, అంత వయసమ్మాయి తమకు అక్కర్లేదని చెప్పసాగారు.

ఇప్పటికి సునీత అందం, వయసు క్షణికాలని తెలుసుకుంది. జీవితంలో తనకో తోడు, పిల్లలు కావాలని పరితపించసాగింది.

ఇహ సునీత తన పెళ్లి ప్రయత్నాలు తానే మొదలుపెట్టుకుంది. పత్రికలలో వస్తున్న వివాహ ప్రకటనలు గమనించసాగింది.

'భార్యపోయి ఒక కూతురు వున్న కాలేజీ లెక్చరర్‌కి రెండవ వివాహమునకై తగిన వధువు కావలెను' అన్న వివాహ ప్రకటనకు స్పందించి తన వివరాలు పంపింది. వాళ్ల దగ్గరనుంచి ఏం సమాధానం వస్తుందోనని ఎదురుచూడసాగింది.

వెంకటేశ్వరస్వామి గుడికి సాయంత్రం ఆరింటికి రమ్మని పెళ్లికొడుకు నుంచి కబురు వచ్చింది. సునీత తన తల్లిని తీసుకుని గుడికి వెళ్లి తన పెళ్లి కుదిరేట్టు చేయమని దేవుడికి దణ్ణం పెట్టుకొని, గుడి మండపంలో కూర్చుని పెళ్లివాళ్ల కోసం ఎదురు చూడసాగింది.

ఆరవుతూండగా ఎనిమిదేళ్ల పాపతో కలిసి వస్తున్న మోహన్ ఆమెకు కన్పించాడు. ఇద్దరూ ఒకరినొకరు గుర్తుపట్టారు. ఈసారి మోహన్ తనని ఎక్కడ కాదంటాడోనని ఆమె భయపడింది.

**-ఎన్.పద్మామస్తాన్**

(విశాఖపట్నం)